తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
14 మార్చి 2026



Follow :

# కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి

- ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో 30 రోజుల ఆహార సామగ్రి పంపిణీ
- 21 కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నూనె, గోధుమపిండి, పప్పులు అందజేత
- ఉపవాసం చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు
- కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకారం చేస్తామని సర్పంచ్
- ప్రతి సంవత్సరం రంజాన్, బక్రీద్ పండుగలు ఘనంగా జరుపుకోవాలని కోరిక

కార్యక్రమాలు జరుపుకుంటూ రంజాన్, బక్రీద్ పండుగలు ఘనంగా



**నవాబుపేట్, మార్చి 13 (జనం సాక్షి):** రంజాన్ పండుగ శుభ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య మైనార్టీ సోదర సోదరీమణులకు ప్రత్యేక సహాయం అందించారు. నవాబుపేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత 30 రోజులుగా ఉపవాసం చేసిన 21 ముస్లిం కుటుంబాలకు నెల రోజులకు సరిపడా ఆహార సామగ్రి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గొల్ల శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, 5 కేజీల మంచి నూనె, 5 కేజీల గోధుమపిండి, ఒక కేజీ కందిపప్పు, శనగపప్పు, వంట సామగ్రి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మైనార్టీ సోదర సోదరీమణులందరూ ఒక నెల ఉపవాస కార్యక్రమంలో పాల్గొని తమ కుటుంబ సభ్యులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. గ్రామ సర్పంచ్ గొల్ల శేఖర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరూ వివిధ ఉపవాసాలు చేస్తున్న సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాసాలు పాటించి మజీద్‌కు వెళ్లి నమాజ్ చేస్తున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి జరుపుకోవాలని కోరారు.

నవాబుపేట్ మండల పరిధిలోని చిన్న గ్రామమైన నాగిరెడ్డిపల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కులమతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ గొల్ల శేఖర్ తెలిపారు. గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏ సమస్య వచ్చినా అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రతి సంవత్సరం రంజాన్, బక్రీద్ పండుగలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ రామ్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాతాపూర్ మాలీష్ బలవంత్ రెడ్డి, ఎత్రాజ్‌పల్లి సర్పంచ్ జగన్ రెడ్డి, గూడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు వెంకట్ రెడ్డి, చిట్టిగిద్ద మాజీ ఎంపీటీసీ ఇక్బాల్, మండల సీనియర్ నాయకుడు కందడ నాగిరెడ్డి, ఉపసర్పంచ్ చిన్నోళ్ల ధీరత్ రెడ్డి, వార్డు మెంబర్లు మాణిక్యం, లావణ్య, బలవంతు, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అనిల్, గ్రామ పెద్దలు, మైనార్టీ సోదర సోదరీమణులు, మహిళలు, అంగన్వాడి టీచర్లు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్

- జిరాక్స్ సెంటర్లు దుకాణాల మూసివేత
- ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయండి
- వికారాబాద్ ఎస్పీ స్నేహమే మెహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (జనం సాక్షి):** పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

## చందానగర్‌లో అర్ధరాత్రి అను ఫర్నిచర్ షోరూం దగ్ధం

లోపలి పేజీలో

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

### ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ నాయకులు

**ముషీరాబాద్, మార్చి 13 (జనం సాక్షి):** ప్రభుత్వ అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె దిగుతామని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నాయకులు ఆర్టీసీ యాజమాన్యానికి, లేబర్ కమిషనర్ కు శుక్రవారం సమ్మె నోటీసులు అందించారు. ఆర్టీసి కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఎన్ని మెమోరాండమ్ లు సమర్పించినా స్పందన లేకపోవడంతో విధిలేని పరిస్థితిలో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని ఆర్టీసి జెఏసి నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసి జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మౌలానా, కో కన్వీనర్ కె.యాదయ్య, కో కన్వీనర్ ఎస్.సురేష్, బి.యాదగిరి లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2017 వేతన సవరణ ఇచ్చారని, కాని ఆ వేతన సవరణకు సంబంధించిన ఎరియర్స్ నేటివరకు చెల్లింపు కాలేదన్నారు. ఆ వేతన సవరణలో జరగాల్సిన అలవెన్స్ లు, ఫ్రింజ్ బెనిఫిట్స్ పెంచకపోవడం చాలా విచారకరమన్నారు. పాత అలవెన్స్ లే ఇవ్వటం వలన ఆర్టీసి కార్మికులకు ఆర్థిక నష్టం జరిగిందన్నారు. 2017 లో రిటైరైన కార్మికులకు ఫిక్సేషన్లు జరిగినా, నేటివరకు వారికి సెటిల్మెంట్స్ చేయలేదని తెలిపారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్మెంట్ తో ఆర్టీసి కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఆయన ముఖ్యమంత్రి అయి రెండున్నర సంవత్సరాలు గడిచినా విలీన ప్రక్రియ నేటివరకు మొదలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నేటివరకు నెరవేరకపోవడంతో కార్మికులలో అసంతృప్తి నెలకొందని అన్నారు. విధినిర్వహణలో ఆర్టీసి ఉద్యోగి చనిపోతే బ్రెడ్ విన్నర్ స్కీమ్ కింద ఆ కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగం ఇస్తారు



కాని ఆర్టీసిలో ఇచ్చే ఉద్యోగం రెగ్యులర్ ప్రాతిపదికన కాకుండా కన్సాలిడేటెడ్ బేసిస్ లో కారుణ్య నియామకాలు చేపట్టడం అత్యంత దురదృష్టకరమన్నారు. కాబట్టి సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆర్టిసి లో బ్రెడ్ విన్నర్ స్కీమ్ కింద చేసే నియామకాలు రెగ్యులర్ ప్రాతిపదికన ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. 2019 నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్లను నిర్వీర్యం చేసిందని, దానివలన ఆర్టీసి కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఎక్కువయ్యాయని, అధికారులు పనిభారాలను పెంచి కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్లను రెస్టోర్ చేస్తూ, చట్ట ప్రకారం నిర్వహించాల్సిన ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మెకు దిగుతామని, సిద్ధం సిద్ధం సమక్షం అంటూ ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## మెట్రో స్టేషన్ పై నుంచి దూకి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

**సికింద్రాబాద్(జనంసాక్షి):** సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ పై నుంచి దూకి బీటెక్ చదువుతున్న ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం బోడుప్పల్ కు చెందిన రాజేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఆయనకు ఇద్దరు కుమారులు.. కాగా పెద్ద కుమారుడు నిత్యతేజ(24) అనురాగ్ యూనివర్శిటీలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అమీర్ పేట్ లో స్నేహితుడి దగ్గరకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి ఉప్పల్ నుంచి మెట్రో రైల్‌లో సికింద్రాబాద్ కు వచ్చాడు. సాయంత్రం 6.10 గంటల ప్రాంతంలో సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్లో దిగి కొద్దిసేపటి తర్వాత పై నుంచి కిందకు దూకాడు. వెంటనే స్థానికులు, మెట్రో సిబ్బంది గమనించి గోపాలపురం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి 108 సహకారంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేసికుని ధర్యాప్తు చేపట్టారు. చేతికి పట్టీ ఉండటంతో పోలీసులు చూడగా గాయం ఉండటంతో గతంలో ఏమైనా ఆత్మహత్యకు యత్నించాడా అనే అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసికుని ధర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు కారణాలు మాత్రం తెలియడం లేదని పోలీసులు తెలిపారు.

# ఉప్పల్ నల్ల చెరువు పనులు వేగవంతం

**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ ప్రాంతంలోని నల్ల చెరువు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చెరువు పరిరక్షణతో పాటు పరిసర ప్రాంతాల అందాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఈ పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణలో చెరువులో మట్టిని తొలగించడం, శుభ్రపరిచే పనులు, చెరువు బండ బయలను బలపరిచే పనులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపడుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన చెరువు ఇప్పుడు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుండటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు .ప్రత్యేకంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులోకి వచ్చే నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా కాల్వలను శుభ్రపరిచే పనులు నిర్వహిస్తున్నారు. చెరువు చుట్టూ ఉన్న మురుగు కాల్వలను సరిచేసి మురుగునీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకుంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. చెరువు వద్ద చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా చెరువు చుట్టూ నడక దారులు ఏర్పాటు చేయడం, చెట్లు నాటడం, భవిష్యత్తులో ప్రజలు విశ్రాంతి తీసుకునే విధంగా పార్క్‌లాంటి వాతావరణం కల్పించే దిశగా కూడా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ పనులు పూర్తయిన తర్వాత నల్ల చెరువు ప్రాంతం ప్రజలకు ఆకర్షణీయంగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ఈ పనులను వేగవంతం చేయడంతో పాటు సమయానికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు పూర్తయిన తర్వాత నల్ల చెరువు మరింత అందంగా మారి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ



అభివృద్ధి పనుల వల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతకు కూడా దోహదం చేస్తుందని వారు తెలిపారు. నల్ల చెరువు అభివృద్ధి పనులు పూర్తయితే ఉప్పల్ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, భవిష్యత్తులో ఇది ఒక ముఖ్యమైన పర్యావరణ కేంద్రంగా మారుతు ందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇలాగే పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం సెవెన్ హిల్స్ కాలనీలోని అక్సా మసీదులో శుక్రవారం రంజాన్ సందర్భంగా తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ పరస్పర ప్రేమ, సహకారం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఆఫ్జల్, అబ్దుల్ సత్తార్, ఖాదర్ బాషా, బాషా, ఖాదర్ వలి, సలీమ్, ఖలీల్ పాల్గొన్నారు. అలాగే సుంకు శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, అమర్, సత్యం, ప్రేమ్ గౌడ్, ప్రణయ్ యాదవ్, తుమ్మల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా నాయకుడు కొండిగారి రాములు కు ఘన నివాళి

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 13(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ కొండిగారి రాములు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రాజకీయ, సామాజిక వర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్--3 భూ పోరాట కేంద్రంలో రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కూడా ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం జీవించిన నాయకుడు కొండిగారి రాములు అని అన్నారు. చిన్నప్పటి నుంచే కమ్యూనిస్టు భావజాలంతో ప్రజా సేవలో నిమగ్నమైన ఆయన, అధికారంలో ఉన్నప్పటికీ ఆస్తులు కూడబెట్టకుండా సాధారణ జీవితం గడిపారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో బస్సుల్లో ప్రయాణిస్తూ, సైకిల్ తొక్కుతూ ప్రజల మధ్యనే జీవించారని, అనేక తండాలకు రహదారులు, విద్యుత్ సదుపాయాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వెనుకబడిన కులాలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా కూడా ఆయన నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, కొండిగారి రాములు బాల్యంలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. జీవితాంతం కమ్యూనిస్టు భావజాలంతో ప్రజల సేవకే అంకితమై జీవించిన గొప్ప నాయకుడు అని అన్నారు. నేటి ప్రజా ప్రతినిధులు కోట్ల సంపాదనకే పరిమితం అవుతు



న్న సమయంలో, రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసినా అత్యంత సాధారణ జీవితం గడిపిన రాములు జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, బిఓసి జిల్లా కార్యదర్శి ప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అరుణ, సిపిఐ నాయకులు నవనీత, మధు, రాములు, గణేష్, యాదగిరి, నిరంజన్, గోపి, వీరేష్, శ్రీధర్ రెడ్డి, నీలా, వీణ, కావేరి, రేణుక తదితరులు పాల్గొని రాములు కి ఘన నివాళులు అర్పించారు.

## నిమ్స్‌లో జాతీయ స్థాయి ఎఐఎఎస్ఐ స్కిల్ కోర్స్, ఎఫ్ఎంఎఎస్ పరీక్ష




**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** నిజామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఎఐఎఎ స్ఐ (అసోసియేషన్ ఆఫ్ మినిమల్ ఆక్సిస్ సర్జన్స్ ఆఫ్ ఇండియా-భారత మినిమల్ యాక్సెస్ శస్త్రచికి త్స నిపుణుల సంఘం) ఆధ్వర్యంలో 123వ ఎఐఎఎస్ఐ స్కిల్ కోర్స్ ఎఫ్ఎంఎఎస్(ఫెలోషిప్ ఇన్ మి నిమల్ ఆక్సిస్ సర్జరీ) పరీక్ష కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మార్చి 13 నుంచి 15 వరకు నిమ్స్‌లో నిర్వహించబడుతోంది. దేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన శస్త్రచికిత్స నిపుణులు, యువ వైద్యులు పాల్గొంటున్న ఈ జా తీయ స్థాయి శిక్షణ కార్యక్రమం మినిమల్ యాక్సె స్ సర్జరీ(లాపరోస్కోపిక్ సర్జరీ)లో ఆధునిక శస్త్రచి కిత్స పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాలను అభివృ ద్ధి చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ఎఫ్ఎం ఎఎస్ అనేది లాపరోస్కోపిక్ సర్జరీలో వైద్యుల నైపుణ్యాన్ని అంచనా వేసే ఫెలోషిప్ పరీక్ష. ఈ పరీక్షలో సిద్ధా ంతం, ప్రాక్టికల్ స్కిల్స్ మరియు వైవా ద్వారా వైద్యుల నైపుణ్యాన్ని పరీక్షిస్తారు. దేశ వ్యాప్తంగా చాలా హాస్పిటల్స్ ఈ ఫెలోషిప్‌ను గౌరవిస్తా యి. రోగులకు తక్కువ కట్, తక్కువ నొప్పి, త్వర గా కోలుకునే సర్జరీలు చేయడానికి ఉపయోగ పడు తుంది. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప మాట్లాడుతూ మినిమల్ యాక్సెస్ సర్జరీ వైద్య రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ముఖ్యమైన విభాగమని తెలిపారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యువ వైద్యులకు ఆధునిక శస్త్రచి కిత్స పద్ధతుల్లో నైపుణ్యాలను పెంపొందించుకో వడానికి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.టీ.లక్ష్మీ కాంత్(ప్రోగ్రామ్ కన్వీనర్), నిమ్స్ సర్జికల్ గ్యాస్ట్రాలజీ వైద్యులు వేణుమాధవ్, రామచంద్రవర్మ, డా.రాధిక (గైనకాల జిస్ట్, నిమ్స్), దేశంలోని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు, అధ్యాపకులు, 250 మంది వైద్యులు పాల్గొన్నారు.

## హూప్ స్టార్ గా రీబ్రాండ్ చేయబడిన వావ్

**ఖైరతాబాద్, మార్చి 13 (జనంసాక్షి) :** 2011లో స్థాపించబడిన హైదరాబాద్‌కు చెందిన పూర్వ విద్యార్థుల వేదిక అయిన వావ్, నేడు తాము హూ ప్ స్టర్ గా రీబ్రాండ్ చేసుకున్నట్లు వావ్ వ్యవస్థాప కుడు, సీఈఓ పరేష్ మసాడే శుక్రవారం నగరంలో




విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆ యన మాట్లాడుతూ ఇది పూర్వ విద్యార్థుల నిర్వ హణ వేదిక నుండి జీవితకాల అభ్యాసం, కెరీర్ పురోగతికి మద్దతు ఇవ్వడానికి పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను సక్రియం చేసే విస్తృత ఎకోసిస్టమ్ గా దాని పరిణామాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపా రు. ప్రపంచ వ్యాప్తంగా 1200కు పైగా సంస్థలు ఉపయోగిస్తున్న హూప్ స్టర్, విద్యా సంస్థలను మెంటర్‌షిప్, నెట్‌వర్కింగ్, సహకార అభ్యాసం ద్వారా పూర్వ విద్యార్థులను భాగం చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. తరగతి గది అభ్యాసం, వాస్తవ ప్రపంచ అనుభవం మధ్య అంతరాన్ని తగ్గించడానికి హూప్ స్టర్ విద్యా సంస్థలకు అవకా శాలను అందిస్తుందని తెలిపారు. ఈ సంస్థ రాన్ వెంచర్స్ ద్వారా ఆదిత్య ఉచి(విసి మింట్), జాగెల్ వ్యవస్థాపకుడు, కార్యనిర్వాహక ఛైర్మన్ అయిన రాజ్ నారాయణం నుండి తమ మొదటి ప్రధాన ఎక్స్ టర్నల్ ఫండ్స్ రూ.6.6 కోట్లు సేకరించింద న్నారు.తమ సేవల ఎకోసిస్టమ్ అవకాశాలను మరింత విస్తరించడానికి, భవిష్యత్తులో 'ప్రీ-సిరీస్ ఏ పెట్టుబడిని సేకరించాలని కూడా ఈ సంస్థ యోచిస్తోందన్నారు. ఏటా 80-100 శాతం వృద్ధిని సాధిస్తామని ఈ సంస్థ ఆశిస్తోందన్నారు.

## ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఏసిపి సాయిబాబా...**




**ముషీరాబాద్, మార్చ్ 13 (జనంసాక్షి):** ఫుట్ పాత్ లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిహెచ్ఎంసి అధికారి ఏసిపి సాయిబాబా హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్, ధర్నా చౌక్ ప్రాంతాల్లో ప్రధాన రహదారి కి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ అక్రమణలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. కవాడిగూడ సర్కిల్ పరిధిలో రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన డబ్బాలు, చిన్న నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ కిష్టయ్య ఆధ్వర్యంలో సిబ్బంది, పోలీసుల బందోబస్తు మధ్య జేసీబీ సాయం తో ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ డబ్బాలు మరియు నిర్మాణాలను తొలగించారు. పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించామని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నార్సింగి సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్-45లో మార్చి 14, 15 తేదీల్లో ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్ నిర్వహించనున్నట్లు డీసీ కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పాత మొబైల్ ఫోన్లు, చార్జర్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను సురక్షితంగా పారవేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అల్కాపూర్ ఎంజీ పార్క్ అల్కాపూర్, రామ్‌రెడ్డి టవర్స్, అంబియన్స్ కోర్ట్‌యార్డ్, మణికొండ కమ్యూనిటీ హాల్, నార్సింగి సర్కిల్ కార్యాలయం, ఎన్‌సీసీ అర్బన్, రాజపుష్ప రెగాలియా, అక్యూరేట్ కమ్యూనిటీ, రాజపుష్ప ప్రొవిన్షియా, మైహోమ్ అవతార్ వద్ద సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మణికొండ ప్రాంతానికి సంపత్, నార్సింగి ప్రాంతానికి లచ్చిరామ్ ఇన్‌చార్జ్‌లుగా ఉన్నారని ప్రజలు ఈవేస్ట్‌ను అందజేసి కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

## రైతుల కోసం కేంద్రం కృషి, రాష్ట్రం నిర్లక్ష్యం

**నిరుడు శేఖర్ ముదిరాజ్**



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతులకు అండగా నిలుస్తూ పీఎం కిసాన్ పథకం ద్వారా 22వ విడత నిధులను విడుదల చేయడం రైతులకు ఎంతో ఊరట కలిగిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని, ఈ పథకం వల్ల దేశంలోని కోట్లాది రైతు కుటుంబాలు లాభపడుతున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శిం చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతు భరోసా పేరుతో రైతులను నిరాశపరుస్తోందని ఆరోపించారు. రైతులకు అందాల్సి న సహాయం ఆలస్యం కావడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు మేలు చేస్తున్నా యని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుడు శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవం

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ కొరత లేదని జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, వందతులను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడనుందని వస్తున్న వార్తలను ప్రజలు నమ్మవద్దని, యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందని, ఎలాంటి జాప్యం ఉండదని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని తెలుపుతూ, జిల్లా ప్రజలు గ్యాస్ పై వస్తున్న అవాస్తవాలను, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండాపూర్ పోలీస్ బెటాలియన్ పరిధిలో అభివృద్ధి పనులకు పోలీసు అధికారుల కృతజ్ఞత

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ పార్వతి పోలీస్ పెటాలియన్ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినందుకు కృతజ్ఞతా భావంతో శుక్రవారం పలువురు బెటాలియన్ అధికారులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ నేతృత్వంలో పలువురు పోలీసు బెటాలియన్ అధికారులు అరికపూడిని కలిసి తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాల ప్రత్యేక దృష్టిని సారించినందుకు సంతోషంగా ఉందన్నారు. కొండాపూర్ ఏరియా సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా ప్రత్యేక చొరవని చూపించి తమ ప్రాంతంలో సిసి రోడ్లు, ఇతర రంగాల అభివృద్ధికి మార్గం సుగమం చేసినందుకు ఆయనతో కలిసి అరికపూడిని కలవడం ఆనందంగా ఉందని, ఎమ్మెల్యే నిజమైన ప్రజానాయకుడిగా ప్రజలతో పాటు పోలీసు అధికారుల అభిమానాన్ని సైతం చూరగొనడం జరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏసి రాంబాబు, ఎస్సై మహేందర్ పాల్గొన్నారు.



### దేవాదాయ శాఖలో

## చేర్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలి

**ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి విజ్ఞప్తి చేసిన ఎల్లకొండ గ్రామస్తులు**

**నవాబ్ పేట్ (జనంసాక్షి):** ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయాన్ని దేవాదాయ శాఖలో చేర్చి ఆలయ అభివృద్ధి కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఎల్లకొండ గ్రామస్తులు కోరడం జరిగింది. శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ను ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు ,గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లకొండ ఆలయానికి భూమిని కేటాయించడంతో పాటు, ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలో చేర్చి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజురు చేయాలనీ వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య దేవాదాయ శాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆలయానికి సంబందించిన సంబంధిత శాఖ అధికారులతో, దేవదాయ శాఖ మంత్రితో చర్చించి దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గతంలో కూడా ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఇంకా దేవాలయ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి మహిళలకు సాహిత్య లోకానికి మొల్ల ఆదర్శం

**మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి**



**తాండూరు (జనంసాక్షి):** కవయిత్రి మొల్ల కళావేదిక బాలల మాస పత్రిక మొలక సంయుక్తంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు 2026 అత్యంత వైభవంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు సామాజిక వేత్తలు పాల్గొని మొల్ల రామాయణకర్త మొల్ల స్మరించుకున్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ , తెలుగు సాహిత్యంలో మొల్ల ధ్రువతారగా నిలిచారని, ఆమె స్ఫూర్తితో నేటి తరం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షిం చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో చక్కని సంస్కృతి అలవరుస్తుందని వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ప్రముఖ కవయిత్రి ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి గారిని ముఖ్య అవార్డు గ్రహీతగా ఘనంగా సత్కరించారు. ఆమె ప్రసంగిస్తూ మొల్ల సాహిత్య పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు సిరిపు రం చెందిన ప్రముఖ రచయిత్రి వాసర చెట్ల జయంతి కూడా మొల్ల అవార్డు ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి మల్ల కళావేదిక పాందుర అధ్యక్షులు కేవీఎం వెంకట్ అధ్యక్షులు సత్యం గాజుల బావరాజ్ శ్రీనివాస్ చారి బాలకృష్ణ యం.పిటిసి శంకరమ్మ దంపతులు, ప్రకాష్, ఆనందం సురేష్ ప్రభు తాండూరు పట్టణంలోని 18 పాఠశాల మల్లా సాయి తంపై వ్యాసరచనలో గెలుపొందిన 60 మంది మెమొంటో సర్టిఫికెట్‌తో బహు మతులు ప్రధానం చేశారు. మొలక పత్రిక సంపాదకులు నిర్వాహకులు సాహిత్యకారులను గౌరవించుకోవడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికకవులు, ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిశెట్టి రాజేష్ కుటుంబానికి ఆర్థికంగా చేయూత



**శామీర్ పేట,(జనంసాక్షి):** శ్రీ పరిపూర్ణ పుష్కల సమేత శ్రీధర్మాస్ శాస్త్ర అయ్యప్ప సేవ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వాకా చంద్రశేఖర్ రెడ్డి గురు స్వామి 50 వేల రూపాయలు సత్యం గురుస్వామి ఆధ్వర్యంలో స్వర్గీయ సిరిశెట్టి రాజేష్ ఇంటికి వెళ్లి చేయూత అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంచి శ్రీనివాసరెడ్డి, జాతీయ పిఆర్ఓ రాయబారపు రవిరాజు, గురువయ్య, గురుస్వామి మల్లేష్, మధు, సామల బుచ్చిరెడ్డి, అయ్యప్ప భక్తులు వట్టెల సాయికుమార్, వెంకటాపురం రాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సిరిశెట్టి రాజేష్ ఏబిఏ పి సంస్థలో సామాన్య సభ్యుడిగా చేరి అనతి కాలంలోనే జాతీయ కార్య దర్శిగా ఎదగి అయ్యప్ప స్వామి భక్తులకు ఎనలేని సేవలు అందించారని వాకా రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏబిఏపి కుటుంబ సభ్యులు అందరికీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడే ధైర్యవంతు రాలు మహిళా శక్తికి ప్రతీక ప్రజల కోసం సేవ చేసే నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా హరిబోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భం గా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న కల్వకుంట్ల కవితను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎన్నో ఆటుపోట్లు ను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తు, మహిళా ధైర్యానికి ప్రతిరూపం తెలంగాణ గౌరవానికి ప్రతీక, పదవులు వచ్చినా పోయిన ప్రజల కోసం చేసే సేవా ఎప్పటికీ నిలిచి పోతుందని ప్రజల గుండెల్లో ఆదరణతో ముందుకు వెళుతున్న కల్వకుంట్ల కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండర్ చైర్మన్ వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి, తెలంగాణ జాగృతి స్టేట్ కార్యనిర్వాక కార్యదర్శి ధూగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అల్వాల జితేందర్, ఎస్టీ సెల్ నాయకుడు రాంజీ నాయక్, తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి నాయకులు హర్ష అస్తానా, శ్రీకర్, రాజు తారకేశ్వరి నేత, రాజ్ కుమార్, ఓంకార్ స్వామి, నందాల అనిల్ కుమార్, నితీష్, నిలై భూషణ్ రాయ్, అస్థాన, రూప్ సింగ్, సచిన్, శశి, పల్లవి ముఖేష్, రాహుల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల, మార్చి 13 (జనంసాక్షి)** ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంత్ రెడ్డితో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని కోరారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహనతో సహకరిస్తేనే పట్టణం స్వచ్ఛంగా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణా నాయక్, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అశోక్, గణేష్, ప్రశాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ద్వి చక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి



**శామీర్ పేట్, (జనంసాక్షి):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. అలియాబాద్ మున్సిపాలిటీ తుర్కపల్లి పరిధిలోని బి వ్యాక్సిన్ కంపెనీలో నిర్మల్ జిల్లా కు చెందిన ఆకాశ్ (21) విధులు ముగించుకొని కొల్తూర్ నుంచి జగన్ గూడ కాలనీకి వెళ్లే దారిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్రగాల గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జీనోమ్ వ్యాలీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్రి వర్సిటీలో స్టైఫెండ్ పెంపు డిమాండ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** క్యాంటీన్ పైకి ఎక్కి విద్యార్థుల ఆందోళన ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2025 సంవత్సరంలోనే విద్యార్థుల స్టైఫెండ్‌ను రూ. 12 వేలు,15 వేలకు పెంచుతూ వర్సిటీ వైస్ చాన్సలర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. పెంచిన స్టైఫెండ్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు వర్సిటీలో ఆందోళనకు దిగారు. స్టైఫెండ్ వెంటనే ఇవ్వాలని కోరుతూ కొంతమంది విద్యార్థులు యూనివర్సిటీ క్యాంటీన్ పైకి ఎక్కి పెట్రోల్ పోసుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో యూనివర్సిటీ అధికారులు జోక్యం చేసుకుని వారిని కిందికి దించారు. విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. ఈ ఘటనపై స్పందించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా విద్యార్థులకు రావాల్సిన స్టైఫెండ్ పెంపు అమలు చేయడానికి కేవలం రూ80 లక్షలు మాత్రమే అవసరమని, అయినప్పటికీ ప్రభుత్వం ఆల స్యం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కోసం నిధులు వినియోగించడాన్ని అడ్డుకో వడం సరైంది కాదని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టైఫెండ్ పెంపు అమలు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

## అవినీతిపై దుండిగల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజనాపై సస్పెన్షన్ వేటు



**నిజాంపేట్ (జనంసాక్షి):** దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అధికారిని సంజనా చాలా కాలంగా అదనపు బాధ్యతలతో దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుంది. ఇటీవల ఫిబ్రవరి 19న అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో అనధికారికలా వాదేవిలు తన భర్త ఎకౌంటు లోకి నగదు మారినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు ఇప్పటివరకు విచా రణ చేపట్టగా అవినీతి గుట్టు రట్టవడంతో జోనల్ కమిషనర్ ఆదేశాల ఉత్తర్వులతో దుండిగల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అధికారిని సంజనా పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఆకతాయిల వేధింపులా.. అయితే డయల్ 100 కు కాల్ చేయండి

### పరిగి సబ్ డివిజన్ షి టిం ఇన్చార్జి నర్సింలు




**బొంరాస్ పేట, మార్చి 13 (జనంసాక్షి):** ఆకతాయిల వేధింపులా అయితే డయల్ 100 కు కాల్ చేయడం ద్వారా బాలికల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని పరిగి సబ్ డివిజన్ షి టీమ్ ఇన్చార్జి నర్సింలు అన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని బొట్లవానితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు,నిర్భయ,ఫోక్సో చట్టాలు ,డయల్ 100,సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధము,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రమ్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ఫుల్ మామిడి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాలు

### – ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ అబ్దుల్ రహమాన్

**నవాబుపేట్ మార్చి 13(జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ నవపేట్ మండల పరిధిలోని ఉన్నటువంటి పాఠశాలలో మన ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ విద్యార్థులచే డ్యాన్సులు మొదలుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. లేని ఇతర విధంగా పులుమామిడి గ్రామ పాఠశాలలో 130 మంది విద్యార్థులు హాజరవుతున్నారు అన్న ఆడుతూ పాడుతూ పాఠశాలకు వస్తూ విద్యను అందుకుంటున్నారు. మండల పరిధిలోని ఏ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమమైన విద్యార్థులు వారిని లక్ష్యానికి చేర్చే వరకు విద్యార్థులకు విద్యను అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులను ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులను అంగరంగ వైభవంగా ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ, డాన్సులు, వారికి ఉన్నతమైన విద్యను అందించే దానికన్నా ఆటపాటలు కూడా అవి ముఖ్యమని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారము ఉండాలని రకరకాల వెజిటేబుల్ కూరగాయలతో బ్రోచర్ను విడుదల చేశారు. పాఠశాలలో ప్రతి సంవత్సరము అనేక రకరకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ. పాఠశాలలో ఈ సంవత్సరం ఎన్ని మందికి గ్రూప్లో పాఠశాలలో సీట్ రావడం అన్నారు. పాఠశాలకు గ్రామం చెందిన వారి ఎంత మంది దాతలు ఉంటూ. ఎన్ని



ఎకరాలు ఉన్నారా భూమి, పాఠశాలలో ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్లు కాంపౌండ్ వాల్,వేదిక ప్రోగ్రాం కొరకు ఒక స్టేజి, విద్యార్థులకు టైలు బెల్టులు, క్రాస్ రూంలో నూతనంగా బోర్డులు, ఫర్నిచర్ ఇంతమంది దాతలు అందించినారు. ఈ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన, నవాబు పెట్ మండలం ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుమాండి హనుమంత్ రెడ్డి,వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, శ్రీకాంత్, విజయ, పూలమ్మగ్రామ ఉపసర్పంచి నాగిరెడ్డి, గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్ నాయక్, గ్రామం పెద్దలు అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా మహిళలు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్నాక డీ-మార్ట్‌లో తూకాల్లో మోసం...

### అధికారులు కేసు నమోదు




**అంబర్పేట్ (జనంసాక్షి):** డి మార్ట్ తూకాల్లో మోసాలు జరుగుతు న్నాయన్న వినియోగదారుల ఫిర్యాదులపై అధికారులు తనిఖీలు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఇటీవల గోల్నాక ప్రాంతంలోని డీ-మార్ట్‌లో కొనుగోలు చేసిన కొన్ని వస్తువుల బరువు ప్యాకెట్‌పై ముద్రించిన బరువుకంటే తక్కువగా ఉందని వినియో గదారులు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు లు అందడంతో వారు దుకాణంలో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల సమయంలో పలు వస్తువుల ప్యాకెట్లను పరిశీలించిన అధికారులు వాటి బరువును తిరిగి తూకం వేసి చూసినప్పుడు ప్యాకెట్‌పై పేర్కొన్న బరువుతో పోలిస్తే తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కొన్నింటిని తక్కువ బరువుతోనే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు కూడా తేలిందని అధికారులు వెల్లడించారు. వినియోగదారులను తప్పుదోవ పట్టించే విధంగా ఈ చర్యలు ఉన్నాయని భావించిన అధికారులు సంబంధిత నిబంధనల ప్రకారం దుకాణం నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడు తూ, వినియో గదారుల హక్కులను కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు కొనసా గుతాయని తెలిపారు. వినియో గదారులు కూడా కొనుగోలు చేసే వస్తువుల బరువు, ధరలపై జాగ్రత్తగా పరిశీలిం చాలని సూచించారు. ఎక్కడైనా తూకాల్లో లేదా ధరల్లో తేడాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే వ్యాపారులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినియో గదారులకు న్యాయంగా వస్తువులు విక్రయిం చాలని హెచ్చరించారు.

## రామంతపూర్‌లో పర్యటించిన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**ఉప్పల్ (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి రామంతపూర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆనంద్‌నగర్ కాలనీలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ అక్కడి ప్రజలతో మాట్లాడారు. కాలనీలో చెత్త సేకరణ విధానం, శానిటేషన్ పరిస్థితులపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ ఆటో ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం సిబ్బంది బాధ్యత అని కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేసి ఇవ్వాలని చెప్పారు. అలా చేస్తే చెత్తను సక్రమంగా నిర్వహించడం సులభం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు 100 శాతం చెత్త సేకరణ కార్యక్రమం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో ఎక్కడైనా చెత్త పేరుకుపోతే వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రతపై అవగాహన కలిగి మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు.

## పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### అసిస్టెంట్ సూపరిడెంట్ సంపత్ రెడ్డి




**శామీర్ పేట్, (జనంసాక్షి):** అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ జి.సంపత్ రెడ్డి అధ్యక్షతన లాల్ గడి మలక్ పేట్ పోస్ట్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్ ప్రోగ్రాం చేశారు . ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. పోస్ట్ ఆఫీస్ లో గల పొదుపు ఖాతాలు అయినా సుకన్య సమృద్ధి ఖాతా , రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్ ,కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, తపాలా జీవిత బీమా , టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ , అటల్ పెన్షన్ యోజన , పిఎంఎస్‌బి వై , పిఎంజెజె బి వై, ఇన్సూరెన్స్ పథకాలు హెల్త్ ఇన్సూరెన్స్, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ తదితర సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలియాబాద్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ మాలతి మాధవ రెడ్డి పాల్గొని పోస్ట్ ఆఫీస్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సబ్ పోస్ట్ మాస్టర్ సుధీర్ , లాల్ గడి మలక్ పేట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రేణుక , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అంతా సిద్ధం

### మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్



**షాబాద్, (జనంసాక్షి) :** పదవ తరగతి పరీక్షల కోసం పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శనివారం నుండి తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు మొదలవు తున్న సందర్భంగా షాబాద్ మండల పరిధిలో పరీక్షలు రాయబోయే 729 మంది విద్యార్థులకు గాను హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ షాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) షాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) షాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లపల్లి. నాలుగు సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమయా నికి పరీక్ష కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో 15% విద్యా రంగానికి కేటాయించాలి - ఏబివిపి

**శేరిలింగంపల్లి, మార్చి 13 (జనంసాక్షి) :** దేశ నిర్మాణాత్మక భవిష్యత్తు విద్యారంగంతోనే ముడి పడి ఉందని, దేశంలో ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, వైద్యం అందించాల్సిన నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చందానగర్ శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ కూకట్పల్లి జిల్లా చందానగర్ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందానగర్ శాఖ నగర కార్యదర్శి ఎల్ తరుణ్ మాట్లాడుతూ దేశం సమగ్ర అభివృద్ధిని సాధించాలంటే ప్రథమంగా విద్యారంగం సర్వతో ముఖాభివృద్ధిని సాధించాలని, విద్యారంగం పరిపుష్టంగా ఉన్నప్పుడే ఇతర రంగాలన్నీ దాని అనుబంధంగా సంపూర్ణాభివృద్ధిని సాధిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఎటు చూసినా అన్యాయమే జరుగుతుందని, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 9,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇప్పటికీ పెండింగ్లో ఉండడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిలువెత్తు నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. ఢిల్లీకి మూటలు మోసే ముఠామేస్త్రి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణలో ఉండడం రాష్ట్ర దౌర్భాగ్యం అని, విద్య విలువ తెలియని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నప్పుడే తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలయిందని చెప్పవచ్చన్నారు. వేల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు అందక స్కాలర్షిప్ లో రామచంద్ర అంటే పలికే నాథుడు లేడని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేక మొండి దున్నపోతును తలపిస్తుందని వారు దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో భాగంగా విద్యారంగానికి తప్పకుండా 15 శాతం కేటాయించాలని ఏబివిపి పక్షాన వారు డిమాండ్ చేశారు. విద్యారంగానికి వచ్చినటువంటి ప్రతి ఒక్క రూపాయినికూడా విద్యాభివృద్ధికి కేటాయించాలని, ఈరోజు తెలంగాణలోని విద్యా కమిషన్ తీసుకున్నటువంటి నిర్ణయాలుకూడా విద్యార్థులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కానివని తరుణ్ విమర్శించారు. ఇందులో భాగంగా ఏబివిపి చందానగర్ శాఖ పక్షాన వారు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఫీజు రియాబర్స్మెంట్ విధానాన్ని రద్దు చేయాలని, స్కూల్ మరియు కాలేజీలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులతో బోధన కొనసాగించాలన్నారు. డైట్ ను రద్దు చేయడంతోపాటు గ్రామాల్లో ఉన్న గవర్నమెంట్ స్కూలను ఎత్తివేయాలన్నారు. సెకండరీ స్కూల్ బోర్డ్ ను రద్దుచేసి ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఒకే విద్యావిధానంకింద కొనసాగిస్తూ పాస్ పర్సంటేజ్‌ని 45 శాతానికి పెంచాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎప్ సెట్ వెళ్ళే ల్యాటరల్ ఎంట్రీ



విధానాన్ని రద్దు చేయాలని, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అనే నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. డిగ్రీ , పీజీ విద్యార్థుల పాస్ పర్సంటేజ్ 50 శాతం చేయాలన్న ప్రభుత్వ అన్ని నిర్ణయాలను రద్దుచేసి విద్య కమిషన్ ను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి ప్రవేశపట్టినటువంటి డిమాండ్లను అన్నిటిని కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల ప్రగతి భవన్ ముట్టడి లేదా అసెంబ్లీ అసెంబ్లీ ముట్టడి తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా
# ఉంటేనే ఆరోగ్యవంతులుగా ఉంటారు
### చింతల్ సర్కిల్ డి .ఈ సాగర్




**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని చింతల్ సర్కిల్ డి .ఈ సాగర్ స్థానిక ప్రజలకు అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం గిరినగర్ డివిజన్ పరిధి,గిరి నగర్ ప్రాంతంలో పారిశుద్ధ్యసిబ్బంది,స్థానిక బస్తి ప్రజల తో కలిసి పరిసరాలు పర్యవేక్షించి అవగాహన ర్యాలీని చేపట్టారు..ముందుగా ప్రధాన కూడళ్లలో ఏపుగా పెరిగిన చెట్లను,పేరుకు పోయిన మట్టి కుప్పలను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తా,చెదారాలను బహిరంగ ప్రదేశాల్లో పడేదని అలా చేసిన వారికి చట్టరీత్య శిక్షలు తప్పని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు ఇంటికో చెట్టు నాటి పర్యావరణ రహిత సమాజాన్ని నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఏ. వంగాల గణేష్, బస్తీ నాయకులు గరిగే శేఖర్ ముదిరాజ్,పాపయ్య గౌడ్,అశోక్,బొంబాయి రమేష్,డి .అంజయ్య,వీరయ్య పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయం
### కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమని కాంగ్రెస్ నాయకులు, సంఘసేవకులు కట్టె శ్రీకాంత్ యాదవ్ అన్నారు.మహిళా దినోత్సవ పురస్కారాల్లో భాగంగా శుక్రవారం గిరినగర్ డివిజన్ పరిధి,గిరినగర్ లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయ్ ప్రసాద్ తో కలిసి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసే గొప్ప సమాజ సంస్కర్తలు ఉపాధ్యాయులని కొనియాడారు. భవిష్యత్తులో తాను పలు రకాలుగా సామాజిక సేవాకార్యక్రమాలు విస్తృతం చేస్తానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- శామీర్ పేట్ మండల విద్యాధికారి కమలాకర్
- శామీర్ పేట్ ఉమ్మడి మండలంలో 1530మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు



**శామీర్ పేట్, మార్చి 13,(జనంసాక్షి):** శనివారం రోజు నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు శామీర్ పేట్ మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు. మండలంలోని 7పరీక్ష కేంద్రా ల్లో 25 పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమ య్యారన్నారు.మండలంలో 1530 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నా రన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం వైద్య సౌకర్యం విద్యుత్ సౌకర్యం కల్పించారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధిం చినట్లు ఆయన తెలిపారు.మండలంలోని 7పరీక్ష కేంద్రాలు శామీర్ పేట్, తూముకుంట, అలియాబాద్, హాకింపేట్ స్పోర్ట్స్ స్కూల్, తూము కుంట విజ్ఞాన భారతి, మజీద్ పూర్ శ్రీ టీ చైతన్య, అలియాబాద్ సెంట్ జోసెఫ్ హైస్కూల్ లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఏవైనా అనుమానాలు ఉంటే 7893276636 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు.



**ముషీరాబాద్ (జనంసాక్షి): జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మామ, దివంగత కొంతం నర్సింగ్ రావు మరణం పట్ల సికింద్రాబాద్ లోని మారేడ్‌పల్లి లో, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.**

## ఈనెల 18న చేవెళ్ల
# మున్సిపల్ పరిధిలోని తైబజార్ వేలం పాట

**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని తైబజార్ వేలం పాట ఈనెల 18వ తేదీన నిర్వహించడం జరుగుతుందని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న వారంతపు సంతకు ఇదివరకు వేలం పాట ప్రకటన చేసినప్పటికి ఎలాంటి దరఖాస్తులు స్వీకరించలేదన్నారు. మళ్లీ వేలం పాట నిర్వహించే తేదీని ప్రకటిచండం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొలని సూచించారు.

# మానవ అక్రమ రవాణా నిరోధంపై దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ దళం ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రైల్వే రక్షణ దళం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ మానవ అక్రమరవాణా నిరోధంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ మహిళా కమిషన్ సహకారంతో సికింద్రాబాద్ లోని సంచాలన్ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయరహత్కర్, దక్షిణ మధ్యరైల్వే -ఐ.జి పి.సి.ఎస్.సి అరోమాసింగ్ ఠాకూర్, తెలంగాణ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ భగవత్, దక్షిణ మధ్య రైల్వే , పి.సి.సి.ఎమ్ ఇతి పాండే, దక్షిణ మధ్య రైల్వే డి.ఐ.జి-సి.ఎస్.సి.షదన్ జెబ్ ఖాన్, డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఎన్.సిడబ్ల్యూ డిప్యూటీ డైరెక్టర్ రామావతార్ సింగ్, ఎన్.జి.ఓ డాక్టర్ .సునీత కృష్ణన్, ప్రజ్వల పాల్గొని మానవ అక్రమ రవాణా నివారణ చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మానవ అక్రమ రవాణా తీవ్రత, సమాజంపై దాని ప్రభావం, నివారణ, గుర్తింపులో రైల్వే వినియోగదార్ల, రైల్వే లబ్దిదారులు కీలక పాత్రను హైలైట్ చేస్తూ ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన, బాధితుల గుర్తింపు, చట్టపరమైన నిబంధనలు, రక్షణ విధానాలు, ఇంటర్-ఏజెన్సీ సమన్వయం వంటి వివిధ అంశాలపై చర్చలు జరిపారు. ఈ సంధర్భంగా వక్తలు, సమాచార సెషన్లను నిర్వహించి పాల్గొన్న వారితో ముఖాముఖీగా స్పందించి వారి ప్రశ్నలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్ జి.ఆ.ర్.పి అధికారులు, సిబ్బంది, వాణిజ్య విభాగం టికెట్ తనిఖీ సిబ్బంది; ఆపరేటింగ్ డిపార్ట్మెంట్ నుండి స్టేషన్ మాస్టర్లు, రైల్వే లైసెన్స్ పొందిన పోర్టర్లతో సహా దాదా పు 250 మంది సిబ్బంది, రైల్వే లబ్దిదారులు పాల్గొన్నారు.



**ముషీరాబాద్ (జనంసాక్షి): భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 15 వ తేదీన జరగబోయే 2 కె రన్ పోస్టర్ ని ఆవిష్కరిస్తున్న అడిషనల్ డిసిపి జె.నరసయ్య. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక రెడ్డి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావిద్ తదితరులు.**

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు




**కోట్ పల్లి మార్చి 13 (జనంసాక్షి):** కోట్ పల్లి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని అధికారులు సూచించారు. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలకు మొత్తం 162 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 10 మంది ఇన్వి జిలేటర్లు నియమించబడ్డారు. పరీక్షా కేంద్రంలో శానిటేషన్ పరిశుభ్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినాయి. విద్యార్థుల సౌకర్యార్థం ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు మంచినీటి సదుపాయం కల్పించబడింది. పరీక్షలు ప్రశాం తంగా క్రమబద్ధంగా జరిగేందుకు ఎస్ఐ శైలజ కోట్ పల్లి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా హాల్ టికెట్ పెన్నుతో రావాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందే చేరుకోవాలని అధికారులు తెలిపారు. అలాగే పరీక్ష రాసే ప్యాడ్‌పై ఎటువంటి రాతలు గాని ఉండకూడదని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని అధికారులు కోరారు.

## రెడ్డి కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**కాప్రా, (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ చక్రిపురం రెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, దోమల సమస్యను పరిష్కరించండి

**సామాజిక కార్యకర్త ఆకుల సతీష్**

**నిజాంపేట్ మార్చి 13 (జనంసాక్షి):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులన్నింటిని తక్షణమే మరమ్మతులు చేయాలని కోరుతూ నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే రోడ్ల మరమ్మతులు చేపట్టారని, మిగతా ప్రాంతాల్లో ఇంకా పనులు చేపట్టాల్సి ఉందని అకుల సతీష్ టీమ్ – నిజాంపేట్ సర్కిల్ పేర్కొంది. ఈ నేపథ్యంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లో కూడా రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. అదేవిధంగా, ప్రాంతంలో తీవ్రంగా పెరుగుతున్న దోమల సమస్యపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల ఆ చెరువుల్లో గుర్రపు డెక్క నిర్మూలన కోసం ప్రత్యేక స్ప్రే చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిహెచ్ఎంసి చట్టం ప్రకారం ప్రతి వారానికి ఒకసారి దోమల ఫాగింగ్ నిర్వహించాలని అధికారులను కోరారు, తద్వారా ప్రజలు దోమల ద్వా రా వ్యాపించే వ్యాధుల నుంచి రక్షించబడతారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం , రహదారి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

- చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్
- చిక్కడపల్లి ట్రాఫిక్ సిఐ ఏడుకొండలు



**ముషీరాబాద్, (జనంసాక్షి):** యువకులు, విద్యార్థులు ముందుండి రక్తదానం చేసి ప్రాణ దాతలు గా నిలవాలని చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరనికి ముఖ్య అతిథిలు గా చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ట్రాఫిక్ సీఐ ఏడుకొండలు, కాచిగూడ సీఐ రాజశేఖర్ లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సేవ కార్యక్రమల్లో విస్తృతంగా పాల్గొనాలన్నారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న సేవ కార్యక్రమలను అభినందించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, నిరుద్యోగం, విద్యా వ్యాపారీకరణ, మాదక ద్రవ్యాల వ్యాప్తి వంటి సమస్యలపై యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రశ్నించే యువతే సమాజ మార్పుకు మార్గం చూపుతుందన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యార్థులపై పెరుగుతున్న భారాలు, యువతను మాదకద్రవ్యాల బారిన పడేలా చేస్తున్న శక్తులను ఎదిరించడం ప్రతి చైతన్యవంతమైన విద్యార్థి, యువకుడి బాధ్యత అని చెప్పారు. నేటి యువత వినోద,చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి జీవతాలను ఆగం చేసుకుంటున్నారనీ, అలాంటి వాటికి దూరంగా ఉండి, భగత్ సింగ్ స్ఫూర్తి తో మంచి భవిష్యత్తు కోసం దారి చూపే సంఘాలలో పని చేయాలని అన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు కోట రమేష్, వెంకటేష్‌లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేద్రలలో భగత్ సింగ్ యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలని విద్యార్థులు, యువత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐపిఎం బ్లెడ్ బ్యాంక్ ఇచ్చార్జి మాదవి, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు అశోక్ రెడ్డి, లెనిన్,జావీద్, రాజయ్య, రజనీకాంత్,ప్రవీణ్,అర్జున్, ఆశ్వక్, మనోజ్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య పట్టణం...

## అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




**తాండూరు మార్చి 13(జనంసాక్షి):** ఆరోగ్య పట్టణం.అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం తాండూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ నుండి విలేమూన్స్ చౌరస్తా వరకు నిర్వహించిన 5కే రన్ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రమైన తాండూర్ దిశగా తాండూర్ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికీ సహాకరించాలన్నారు.తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, క్రీడా స్ఫూర్తిని పెంచాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతిరోజూ వ్యాయామం,క్రీడలు,నడక, ఆటల ద్వారా శారీరక-మానసిక దృఢత్వం పెరుగడంతో పాటు మన నిత్య జీవితం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు దిశగా ప్రతి రోజు అధికారులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ ఉద్దేశం 99 డేస్ కార్యక్రమంలో ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో ప్రతిరోజు కార్యక్రమాలను రూపొదించడం జరిగిందన్నారు.ఆరోగ్య తాండూర్బిఅభివృద్ధి తాండూర్ దిశగా మనందరం పార్టీలకు అతీతంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారసింగ్,వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్లకు సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు వినతి

- ఆశా వర్కర్లపై ఏ.ఎన్.సి టార్గెట్ మీద వేధింపుల అరికట్టాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి

**కాప్రా, (జనంసాక్షి):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనాల గురించి ప్రస్తావించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శుక్రవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే ఉన్నికృష్ణ తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే ఉన్నికృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్ఎంకు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న జనవరి ,ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి దృష్టికి తీసుకెళ్లారు.

కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు. అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .50 లక్షల ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



## దేశంలో గ్యాస్ కొరత

# కేంద్ర ప్రభుత్వ ముందు జాగ్రత్తలు లేకనే

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీసతీష్**



**మొయినాబాద్, (జనంసాక్షి):** భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అని చాలా స్పష్టంగా అర్థం అవుతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీసతీష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు పశ్చిమ ఆసియా దేశంలో యుద్ధం జరుగుతున్నప్పుడు 16 రోజుల నుంచి యుద్ధం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడంతోనే భారతదేశంలో ఉన్న అన్ని వ్యాపార సంస్థలకు గ్యాస్ కొరత ఏర్పడిందన్నారు. నేడు విద్యా సంస్థల్లోని హాస్టల్స్, వ్యాపార హోటల్స్ మధ్యత రగతి కుటుంబాలు ఇంధనం కోసం పడుతున్న బాధలు వర్ణనాహితం అని దీనికి కారణంగా కేంద్ర ప్రభుత్వం ముందు చూపు చర్యలు తీసుకో కపోవడం అని పేర్కొన్నారు. ప్రజా స్వామ్యంలో అత్యున్నతమైనటువంటి పార్లమెంటులో ప్రజల సమస్యల పట్ల ఇంధన కొరత పట్ల చర్చ జరగవలసిన సందర్భంలో పార్లమెంటరీ నాయకుడిగా నరేంద్రమోడీ హాజరుకాక పోవడం సోచనీయమని అన్నారు. దీని వెనుక అంతర్థాం భారతీయ జనతా పార్టీకి మధ్య తరగతి వారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అవగతం అయిందన్నారు. ఇప్పటికైనా భారతదేశంలో ఇంధన కొరత రాకుం డా అందరికి సిలిండర్లు, డిజిల్, పెట్రోల్ ఇతర అంశాల పట్ల అందించే విధంగా దేశంపైన ఉందన్నారు. యుద్ధం వలన భారత దేశం పై పడుతున్న భారం ఏదైతే ఉందో దాన్ని ముందు చూపుతో ఆలోచన చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రంగాలు కుదేలుపడకుండా వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీపై ఉందని ఇప్పటికైనా ఆదిశగా ఆలోచన చేసి తగు ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీని కోరుతున్నట్లు తెలిపారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో

**అవకతవకలకు పాల్పడితే చర్యలు**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**యాలాల (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినకల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దాదాపు 2 కోట్ల 70 లక్షల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూరు మండలం మరియు తాండూరు పట్టణానికి చెందిన 133 మంది లబ్ధిదారులకు రూ.1,33,15,428/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బషీరాబాద్ మండలానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు రూ. 73,08,116/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. యాలాల్ ఎమ్మార్వో కార్యాలయంలో యాలాల్ మండలానికి చెందిన 61 మంది లబ్ధిదారులకు రూ. 61,07,076/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు ఈ పథకం వరం లాంటిదన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్దిపొందే లబ్ధిదారులు ఎవ్వరికి నయాపైసా ఇవ్వొద్దన్నారు. ఎవరైనా డబ్బులు అడుగుతే స్వయంగా నాకు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒత్తిడికి గురికాకుండా

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



**మర్పల్లి (జనంసాక్షి)** నేటి నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావ రణంలో పరీక్షలు రాయాలని సూచించారు.పదో తరగతి ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు తొలిమెట్టు లాంటిదని, ఇప్పటివరకు కష్టపడి చదివిన ఆత్మవి శ్వాసంతో పరీక్షల్లో ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాం క్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని గూడెంరాములు యాదవ్ ఈ సందర్భంగా ఆశీర్వదించారు.

# డిజిటల్ విద్యపై ఓయూ ఈఎంఆర్సీ చొరవ అభినందనీయం

- ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య
- డిజిటల్ ఉన్నత విద్యపై ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు
- దేశంలోని పలు ప్రాంతాల నుంచి 63 పరిశోధక పత్రాల సమర్పణ




**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలోని ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్సీ) వేదికగా "ఉన్నత విద్య పునర్నిర్మాణం: వికసిత్ భారత్ 2047 దిశగా డిజిటల్ మార్గాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ముగిసింది. కన్సార్షియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ న్యూఢిల్లీతో కలిసి రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సులో దాదాపు ఎనిమిది రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. 2047 నాటికి భారతదేశాన్ని జ్ఞాన ఆధారిత సూపర్ పవర్‌గా మార్చాలనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా ఆయా అంశాల్లో నిష్ణాతులైన అధ్యాపకులు పాల్గొని మాట్లాడారు. డిజిటల్ విద్య, కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిత, నూతన విద్యా సాంకేతికత, జాతీయ విద్యావిధానం సహా డిజిటల్ ఆధారిత ఉన్నత విద్యపై దేశంలోని పలు ప్రాంతాల నుంచి పరిశోధకులు 63 పరిశోధక పత్రాలు సమర్పించారు. ప్రొఫెసర్ టి.టి శ్రీకుమార్, ప్రొఫెసర్ రాజారాం, డాక్టర్ సతీష్, డాక్టర్ రామకృష్ణ కంచ లు పరిశోధక సెషన్లకు అధ్యక్షత వహించారు. డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ప్రొఫెసర్ మోయిజ్, ప్రొఫెసర్ వై రామకృష్ణ, ప్రొఫెసర్ ప్యాట్రిక్‌లు ఏఐ ఆధారిత ఉన్నత విద్య, ట్రాన్స్ఫార్మిగ్ అడ్మినిస్ట్రేషన్, మూక్స్ లో డాటా అనలిటిక్స్, మూక్స్ రూపకల్పన, ఏఐ ఆధారిత ఉన్నత విద్య, వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో ఏఐ భాగస్వామ్యం తదితర అంశాలపై వివరించారు. శుక్రవారం జరిగిన ఈ సదస్సు ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య హాజరై మాట్లాడారు. డిజిటల్ విద్యపై ఓయూ ఈఎంఆర్సీ చొరవ అభినందనీయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యారంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను, కృత్రిమ మేధను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అందిపుచ్చుకోవటం అనివార్యమని స్పష్టం చేశారు. గౌరవ అతిథిగా హైజరైన ఇఫ్లూ ప్రొఫెసర్ టి.టి శ్రీకుమార్.... డిజిటల్ విద్య, ఆధునిక సాంకేతితను విద్యారంగంలో ఎలా వినియోగిం చుకోవాలో వివరించారు. సీఈసీ, న్యూఢిల్లీ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ శత్రుధ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న ఈఎంఆర్సీలతో కలిసి డిజిటల్ విద్యపై ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఓయూ ఈఎంఆర్సీ డైరెక్టర్ పి.రఘుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహం దగ్గర అభివృద్ధి పరచండి

**మున్సిపల్ చైర్పర్సన్‌కు వినతిపత్రం**



**తాండూరు మార్చి 13(జనంసాక్షి):** దొడ్డి కొమురయ్య విగ్రహము దగ్గర సూచి శుభ్రతతో పాటు అభివృద్ధి పరచాలని పట్టణ కురువ సంఘం కోరారు. శుక్రవారం తాండూరు పట్టణ కురువ సంఘం అధ్యక్షులు మరాఠీ నర్సింలు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి తాండూరు పట్టణంలోని యశోద నగర్ పార్కు నందు దొడ్డి కొమరయ్య విగ్రహము ఉన్నందున రాబోయే ఏప్రిల్ మూడో తారీఖున దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు ఉన్నందున ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని మరియు మెట్ల సౌకర్యాన్ని కల్పించాలని చైర్ పర్సన్ కు వినతి పత్రం అందించారు. . ఇందుకుగాను తాండూర్ పట్టణ కురువ సంఘం సభ్యులు చైర్పర్సన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కురువ సంఘం అధ్యక్షులు మరాటి నరసింహులు , 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం , ఉపాధ్యక్షులు మిట్టి మహేష్ ,సహాయ కార్యదర్శి షాయపూర్ మల్లేశం పూజారి మల్లప్ప, పూజారి పాండు , మిట్టి మల్లప్ప .ఉన్నారు.

# నేడే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**నవాబు పేట్ (జనంసాక్షి):** నవాబుపేట్ మండల మోడల్ స్కూల్లో పరీ క్ష విద్యార్థులు రాయడానికి చిత్తంగా 8 రూములు, జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో 8 రూమ్లో అందులో ఒక్క రూమ్ కు 22 మంది విద్యా ర్థులను పరీక్ష సెంటర్ కు అలౌడ్ చేస్తామని ఆయన అన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు (ఎఎస్‌సి) పరీక్షలు నడుస్తాయి. నవాబుపేట్ మండల కేంద్రంలోని రెండు సెంటర్లల నవాబుపేట్ జిల్లా పరిషత్ నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు,మాడల్ స్కూల్‌లో 178 మంది విద్యార్థులు హాజర వుతున్నారనీ ప్రిన్సిపల్ పేర్కొన్నారు.నవాబుపేట్ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను అక్కడ బంద్ గా పోలీసు బంధ భక్తులతో పరీక్షలు నడుస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్, మల్లేశం తెలిపారు.

# పుస్తక పఠనం వలన జ్ఞానం పెంపొందుతుంది

- విపంచి ఫౌండేషన్ వినూత్న ఆలోచనతో
- పోలీస్ స్టేషన్ లలో గ్రంథాలయాలను ప్రారంభించిన
- నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్

**నల్లగొండ, (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా పోలీస్ సహకారంతో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టార్ట్ లైబ్రరీ – సేవ్ లైబ్రరీ నినాదంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయం తో పాటు, నల్గొండ సబ్ డివిజన్ పరిధిలో 20 పోలీస్ స్టేషన్ లలో గ్రంథాలయా లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ జి రమేష్, నల్గొండ డి.ఎస్.పి.కె శివరాం రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి లు పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో సమయము దొరికితే మొబైల్ ఫోన్లలో మునిగిపోతున్న వారికి పుస్తక పఠనం ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. పుస్తక పఠనం వలన జ్ఞానం అభివృద్ధి చెంది, సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని వారు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను దుర్భరం చేసుకుంటున్న, ఈ తరుణంలో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లలో గ్రంథాలయాలు నెలకొల్పడం ఎంతో శుభ పరిణామం అని వారు అన్నారు. విద్య ద్వారానే మనిషిలో నిజమైన పరివర్తన వస్తుందని, పోలీస్ స్టేషన్లలో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా సిబ్బందితో పాటు ప్రజలకు కూడా మంచి సందేశం వెళ్తుందని వారు తెలిపారు. పోలీస్ సిబ్బంది, ప్రజల్లో పఠన అలవాటు పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీదారులకు వారి సమస్యలను పరిష్కరించే పుస్తకాలు చదవడం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేశారు. విపంచి ఫౌండేషన్ సభ్యులను వారు అభినందించి, వారు చేస్తున్న సేవలకు వారు ప్రశంసించారు. ఈ గ్రంథాలయం లో సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు, మానవ సంబంధాలు, మహనీయుల జీవిత చరిత్రలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం, వ్యక్తిత్వ వికాసం, భారత రాజ్యాంగం, నీతి కథలు, కార్టూన్లు, మనోవికాసం, మొదలగు పుస్తకాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అందోజు నాగభూషణం, ఫౌండేషన్ సభ్యులు గడ్డం సత్యనారాయణ, డాక్టర్ బావన ఋషి , నడిగోటి శ్రీనివాస్, పోలోజు వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

